


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 247. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.20.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# మాటలు కాదు.. చేతల ప్రభుత్వం

తుర్కపల్లి :అమృత్ తెలంగాణ: తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, ఆలస్యమైనా ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని గృహ నిర్మాణ, సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. 227 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మాటల మాంత్రికుడు గత సీఎం కేసీఆర్ వాసాలమర్రిని దత్తత తీసుకొని ఆగం చేశారని విమర్శించారు. ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వాసాలమర్రి విషయాన్ని సీఎం దృష్టికి తీసుకొచ్చారన్నారు.

గ్రామంలో పేదల చిరకాల కోరిక తీర్చడానికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి కల నెరవేర్చడం జరిగిందన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన స్కూల్ భవనాలను, సీసీ రోడ్లను పూర్తి చేస్తామన్నారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ 8లక్షల 19వేల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిందని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు రూ.6,500 కోట్లు మిత్తి కడుతోందని వివరించారు. ధరణి తీసుకొచ్చి రాష్ట్రాన్ని గత ప్రభుత్వం ఆగం చేసిందని, ప్రజలు ఆగం కావద్దని భూభారతి చట్టంతో అందరికీ పూర్తి భద్రత, న్యాయం చేయడానికి 2025 చట్టాన్ని తీసుకొచ్చినట్టు వివరించారు. పలు మండలాల్లో, జిల్లాల్లో 1000 మందికి పైగా సర్వేయర్లను నియమిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పదేండ్లలో ఏ ఒక్కరికీ ఇల్లు నిర్మించలేదని విమర్శించారు. వాసాలమర్రికి కేసీఆర్ చేసిన గాయానికి సీఎం రేవంత్‌రెడ్డి మందు పెడుతున్నారని చెప్పారు. మూఢనమ్మకాల పిచ్చోడు చేసిన పనికి గ్రామమంతా బలైపోయిందన్నారు. నాలుగు నెలల్లో ఇండ్లను పూర్తి చేసుకోవాలన్నారు. వాసాలమర్రి గ్రామానికి 227 ఇండ్లను ప్రత్యేకంగా మంజూరు చేశారన్నారు. ఆలేరును



రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మెన్ బండ్రు శోభారాణి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కరరావు, ఆర్డీఓ కృష్ణారెడ్డి, మదర్ డెయిరీ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

ఇండ్లను పరిశీలించిన మంత్రి

భువనగిరి మండలంలోని బండ సోమవారం గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఇండ్లను త్వరితగతిన పూర్తిచేసిన లబ్దిదారులకు నూతన వస్త్రాలు, వంటగ్యాస్ స్టవ్‌లు పంపిణీ చేశారు.

# బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌నుఅడ్డుకోండి..

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ (ఏపీ) ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్ (సాధ్యాసాధ్యాల నివేదిక)ను తిరస్కరించాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్–1980 (జీడబ్ల్యూడీటీ), ఏపీ పునర్విభజన చట్టం–2014కు విరుద్ధంగా ఏపీ వ్యవహరిస్తుందని ఫిర్యాదు చేశారు. గురువారంనాడిక్కడ శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భేటీ అయ్యారు. దాదాపు గంటపాటు సాగిన ఈ సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక, పర్యావరణ శాఖలు వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని ఈ సందర్భంగా వారు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని, జీడబ్ల్యూడీటీ–1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), జలశక్తి మంత్రి అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాల్సి ఉంటుందని గుర్తు చేశారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో ఏపీ సర్కార్ ఈ నిబంధనలను ఉల్లంఘిస్తుందన్నారు. ఈ విషయంలో కేంద్రం, జలశక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా అడ్డుకోవాలని కోరారు.

బనకచర్లకు బదులు

సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి లిఫ్ట్ స్కీంలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. జీడబ్ల్యూడీటీ–1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందనీ, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతున్నదనీ, తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉన్నారని ఫిర్యాదు చేశారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దష్టి సారించాలని కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తే, పోలవరం–బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లి–నాగార్జునసాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. కష్ణా జల వివాదాల ట్రిబ్యునల్–2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామన్నారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి తేల్చిచెప్పారు.

అనుమతులివ్వండి

తెలంగాణకు గోదావరి నదిలో వెయ్యి టీఎంసీలు, కష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, ఏపీ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ 1,500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందన్నారు. ఏపీ సర్కార్ చేపడుతోన్న ప్రాజెక్టుల అనుమతి ప్రక్రియలో వేగంగా వ్యవహరిస్తోన్న కేంద్రం, తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో అలసత్వం ప్రదర్శించడం సరికాదన్నారు. దీనవల్ల ఇరు రాష్ట్రాల మధ్య అపోహలు, ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయని తెలిపారు. పాలమూరు–రంగారెడ్డి, సమ్మక్క–సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బనకచర్లకు డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారనీ, త్వరలోనే ఇరు రాష్ట్రాల సీఎంలతో కలిసి ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. అలాగే మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని కోరారు. సమావేశంలో ఎంపీలు మల్లు రవి, రఘువీర్‌రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల



శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉత్పల్ తదితరులు పాల్గొన్నారు.

మెట్రో ఫేజ్–2 అనుమతులివ్వండి

హైదరాబాద్ మెట్రో ఫేజ్–2కు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సీఎం ఎ.రేవంత్ రెడ్డి మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ కేంద్ర పట్టణాభివద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ అభివద్ధి, విస్తరణ, ఇతర మౌలిక అంశాలపై చర్చించారు. మెట్రో రైల్ అవసరాన్ని వివరించారు.

తెలంగాణ రైజింగ్– 2047 విజన్ అద్భుతం ప్రభుత్వానికి యూకే మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ప్రశంసలు

భాగస్వామ్య ఒప్పందాలు ఖరారు

' తెలంగాణ రైజింగ్–2047' విజన్ అద్భుతంగా ఉందని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించారు. 1997–2007 మధ్య పదేండ్ల పాటు యూకేకు ప్రధానిగా, సుదీర్ఘకాలం ఇంగ్లాడ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించిన టోనీ బ్లెయిర్ రాజకీయాల నుంచి తప్పుకున్న తరువాత ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని నాయకులకు విజన్, వ్యూహరచన,వాటి అమలుకు సహకరించాలనే ఉద్దేశంతో టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టీబీఐజీసీ)ను స్థాపించారు. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న టోనీ బ్లెయిర్‌తో గురువారం నాడిక్కడ సీఎం ఎ.రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. దాదాపు గంటకు పైగా సాగిన ఈ భేటిలో తెలంగాణలో రైతులు, యువత, మహిళలు వంటి విభిన్న వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులు, వారి అభివద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఈ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం తెలిపారు. మానవ అభివద్ధి సూచికల్లో దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామనీ, పట్టణ, పట్టణ శివారు, గ్రామీణ ప్రాంతాల వారీగా తాము అమలు చేయబోయే సూక్ష్మ ప్రణాళికల్ని సీఎం ఆయనకు వివరించారు. తెలంగాణ రైజింగ్–2047 ముఖ్యాంశాలను 2025, డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ రెండో వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు వెల్లడిస్తామన్నారు. ఈ ప్రణాళిక సుస్థిరాభివద్ధి దిశగా ఉందని టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ వంటి ప్రాజెక్టులపై టోనీ బ్లెయిర్ ఆసక్తి చూపారు. ఇరు నేతల భేటి అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన, అమలులో భాగస్వామ్యానికి తెలంగాణ ప్రభుత్వం, టీబీఐజీసీ ప్రతినిధులు ఉద్దేశ పత్రాన్ని (లేటర్ ఆఫ్ ఇంటెంట్) పరస్పరం మార్చుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఎస్సార్ ఏ.పి.జితేందర్ రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్ రంజన్, పారిశ్రామిక, వాణిజ్య విభాగం స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి, టీబీఐజీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడుఖర్గేతో సీఎం భేటి!

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పార్టీ అగ్రనేతలతో భేటి కానున్నారు. ఇప్పటికే పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం. ఈ భేటిలో తాజా మంత్రి వర్గ విస్తరణ, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, నెలాఖర్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం తదతర అంశాలపై చర్చించనున్నారు. అనంతరం పార్టీ అగ్రనేత రాహుల్, పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఇతర నేతలను కలుస్తారు. సాయంత్రం హైదరాబాద్ వెళ్తారు.

# సీఎం తీరుతో రాష్ట్రానికి నష్టం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, నదీ జలాల వాటా, వినియోగంపై సీఎం రేవంత్‌రెడ్డికి, ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని మాజీ మంత్రి టీ హరీశ్‌రావు విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి బ్యాగుల మీద ఉన్న జ్ఞానం బేసిన్ల మీద లేదని ఎద్దేవా చేశారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో సీఎం తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారని తెలిపారు. దానిలో అడ్డూ అదుపు లేకుండా అబద్ధాల ప్రవాహాన్ని పారించారన్నారు. బనకచర్ల విషయంలో నిద్రలేపిందే బీఆర్ఎస్ అని గుర్తుచేశారు. గోదావరిలో వెయ్యి, కృష్ణాలో 500 టీఎంసీలు ఇచ్చి బనకచర్ల నుంచి ఎంతైనా తీసుకుపోవచ్చని సీఎం అన్నారని ఆక్షేపించారు. 968 టీఎంసీలకు రాష్ట్రంలో ప్రాజెక్టుల రూపకల్పన జరిగిందనీ, అందులో 946 టీఎంసీలకు సీడబ్ల్యూసీ హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తుచేశారు.

ఇక చంద్రబాబు ఇచ్చేదేంటని ప్రశ్నించారు. 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయనీ, అందులో 1,950 టీఎంసీలు రాష్ట్రానికి ఇవ్వాలని కేసీఆర్ జలశక్తి మంత్రికి లేఖ రాశారని



గుర్తుచేశారు. 750 టీఎంసీల నీళ్లు రావాలని బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు రాష్ట్రం తరపున వాదించినట్టు హరీశ్ రావు చెప్పారు. కష్ణాలో తాత్కాలిక ఒప్పందం ప్రకారం మనకు 299 టీఎంసీలే వచ్చాయన్నారు. 763 టీఎంసీల నీళ్లు రావాలని లాయర్లకు సూచించామన్నారు. పోలవరం ద్వారా మళ్లించే 80 టీఎంసీల్లో కూడా 45 టీఎంసీలు రావాలన్నారు. కృష్ణా బేసిన్‌లో రాష్ట్రానికి మొత్తం 763 టీఎంసీలు రావాలని ట్రిబ్యునల్ ముందు అఫిడవిట్ ఫైల్ చేశామని తెలిపారు. సీడబ్ల్యూసీ గోదావరి నీళ్లు సముద్రంలో ఏ మేరకు కలుస్తున్నాయో 60 ఏండ్ల లెక్కలు చెప్పిందనీ, కృష్ణా నదిలో రెండు రాష్ట్రాలు కలిపి వెయ్యి టీఎంసీలను కూడా వినియోగించుకోవడం లేదని తెలిపారు.

గతంలో జరిగిన అపెక్స్ సమావేశాల్లో బనకచర్ల అనే చర్చే లేదని స్పష్టం చేశారు. 2004– 14 మధ్యలో ఆయకట్టు 6.64 లక్షల ఎకరాలుంటే 2014–23 మధ్య 48.74 లక్షల ఎకరాలకు పెరిగిందని చెప్పారు. సమ్మక్క సాగర్, సీతమ్మ సాగర్ ఇలా అన్ని ప్రాజెక్టులకు హైడ్రాలజీ క్లియరెన్స్, కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ పూర్తి చేసి 6.50 లక్షలు ఎకరాలకు నీళ్లు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పనులు ప్రారంభమైనా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించలేదనీ, అడ్డుకోలేదని ఆరోపించారు. అప్పట్లో పోతిరెడ్డి ప్రాజెక్టును నిరసిస్తూ ఆరుగురు మంత్రులం రాజీనామా చేశామని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు సీఎం రేవంత్‌రెడ్డిది తెలంగాణ ద్రోహ చరిత్రనేనని విమర్శించారు.

# కాళేశ్వరానికి క్యాబినెట్ ఆమోదం లేకుండా ఉంటుందా?

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 'కాళేశ్వరం వంటి పెద్ద ప్రాజెక్టుకి క్యాబినెట్ ఆమోదం లేకుండా ఉంటదా? ఏ చిన్న నిర్ణయమైనా క్యాబినెట్‌లో పెట్టాలని కేసీఆర్ అనేవారు. ఈ మాట నిజం కాదని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా' అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ముందు మేడిగడ్డకు రిపేర్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. కాళేశ్వరంపై పూర్తిస్థా యి రిపోర్టు వచ్చాక దమ్ముంటే అప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాని మోడీ 11 ఏండ్ల పాలనపైనా, ఏడాదిగా మల్కాజిగిరి ఎంపీగా తన పాత్రపైనా ఈ నెల 22న ఇంపీరియల్ గార్డెన్‌లో వికసిత్ సంకల్ప సభ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఆ సభకు ముఖ్య అతిథులు కేంద్ర మంత్రు లు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్ పాల్గొంటారని చెప్పారు. మోడీ పాలనపై శుక్రవారం ఎగ్జిబిషన్



ప్రారంభిం చనున్నట్టు తెలిపారు. గురువారం సికింద్రాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్నది గూడు కట్టించే ప్రభుత్వం కాదనీ, అది గూడు కూలగొట్టే సర్కారు అని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదలను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ జలయజ్ఞం నుంచే ప్రాణిహిత చేవెళ్ల వచ్చిందనీ, ప్రాణహిత చేవెళ్లలో కొత్తగా వచ్చి చేరిన వి అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డనేనని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక అమలు చేస్తారన్న నమ్మకం తనకు లేదన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణను బీజేపీ ఎంపీగా డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ప్రాజెక్టులకు బీజేపీ వ్యతిరేకం కాదనీ, ప్రాజెక్టులను ఏటిఎంగా మార్చుకోని దోచుకోవడానికి తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు.

# విద్యార్థి వీసాలకు అమెరికా గ్రీన్ సిగ్నల్

వాషింగ్టన్: అమృత్ తెలంగాణ: అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు ట్రంప్ సర్కార్ శుభవార్త చెప్పింది. తాత్కాలిక విరామం తర్వాత విద్యార్థి వీసాల మంజూరు ప్రక్రియను ప్రారంభించింది. అయితే దరఖాస్తుదారులు స్క్రీనింగ్ సమయంలో తప్పనిసరిగా సోషల్ మీడియా అకౌంట్ల వివరాలు సమర్పించాలని వెల్లడించింది. ఈ మేరకు అమెరికా విదేశాం గ శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. 'వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు తనిఖీ చేస్తారు. అందుకోసం విద్యార్థులు తమ సోషల్ మీడియా ఖాతాలను ప్రయివేటు సెట్టింగ్స్‌ను మార్చుకుని పబ్లిక్‌గా అన్‌లాక్ చేయాల్సి ఉంటుంది. దీంతో అమెరికాకు వచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తిని పూర్తిగా పరిశీలించేందుకు వీలు లభిస్తుంది. అప్పుడే విద్యార్థులకు వీసా




అనుమతి ఇవ్వాలా, వద్దా అనేది నిర్ణయిస్తాం' అని సీనియర్ అధికారి తెలిపారు. ఈ ఏడాది మే చివరి వారం నుంచి విదేశీ విద్యార్థుల ఇంటర్వ్యూలను అమెరికా నిలిపివేసింది. అయితే, ఇది తాత్కాలికమే నని తెలిపింది. వీసా జారీ కోసం అవసరమైన సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించాలని అనుకుంటున్నట్టు అప్పుడు విదేశాంగ శాఖ తెలిపింది. అందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసే వరకు వీసాల బుకింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్టు పేర్కొంది. తాజాగా సోషల్ మీడియా తనిఖీని తప్పనిసరి చేస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది.సోషల్ మీడియా వెట్టింగ్‌గా పిలిచే ఈ ప్రక్రియలో సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఉదాహరణకు ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పాలస్తీనాకు సంబంధించి ఏమైనా పోస్ట్ చేస్తే, ఆ వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారి వల్ల దేశ భద్రతకు ఏమైనా ముప్పు ఉందా అని చూస్తారు. అలాంటి ఏమి లేదని నిర్ధారించుకున్న తర్వాతే వారిని అమెరికాలో చదువుకునేందుకు వీలు కల్పిస్తారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి....



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



మేదన్పూర్ లో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



అంబుగంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా కుంటల జూన్ 19 అమృత్ తెలంగాణ కుంటాల మండలంలోని మేదన్పూర్ రాజలింగం తండ్రి పెద్ద రాజన్న, అంబుగాం మాజీ సర్పంచ్ సతీమణి, సూర్యపూర్, గ్రామాలకు చెందిన వీఆర్ఏ అయిటి లక్ష్మీబాయి వీరు అనారోగ్య కారణంగా గత కొన్ని రోజుల క్రితం మృతి చెందడంతో .విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జీ విఠల్ రెడ్డి, గురువారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వెంట డిసిసిబి డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్,,మాజీ జడ్పిటిసి బుచ్చన్న, సీనియర్ నాయకులు సాగర్ రావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కిష్టయ్య,కుంటాల మాజీ సర్పంచ్ వెంకటేష్, ఓలా మాజీ సర్పంచ్ హైమద్ పాషా, ఏఎంసీ డైరెక్టర్ సాయికిరణ్ సీనియర్ నాయకులు భోగ లక్ష్మణ్, గజ్జర మలాకర్లి పాల్గొంటారు

# తెలంగాణ ఉద్యమకారులను తప్పక ఆదుకుంటాం

## ఉద్యమ చరిత్ర పుస్తక పరిచయ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి...



తెలంగాణ ఉద్యమ చరిత్ర పుస్తకాన్ని ప్రారంభిస్తున్న మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి

నిర్మల్ జిల్లా భైంసా జూన్ 19 అమృత్ తెలంగాణ భైంసా పట్టణంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ముధోల్ నియోజకవర్గ ఉద్యమ చరిత్ర పుస్తక పరిచయ కార్యక్రమములో మాజీ కేంద్రమంత్రి డాక్టర్ .సముద్రాల వేణుగోపాల చారి, మాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు పొందపరిచిన హామీలను ప్రభుత్వంతో చర్చించి వాటి అమలును కృషిచేస్తానని అన్నారు.భైంసా లో అమరులైన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందేటట్లు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ ఉద్యమ చరిత్ర పుస్తకం రానున్న తరానికి ఎంతో స్పూర్తిస్తుందని , పుస్తక రచయిత పుండలిక్ రావు, కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్, కార్యదర్శి చాకేటి లస్మన్న, ముధోల్ ఏఎంసీ చైర్మన్ నర్సారెడ్డి , సతీష్, రాము సాయినాథ్, శ్రీనివాస్, రాము, సయ్యద్ అహ్మద్,దర్మగౌడ్ పాల్గొన్నారు

# విద్యార్థులకు చదువుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలి సమస్య లుంటే తెలియజేయండి

## సంక్షేమ వసతి గృహ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్





వివిధ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా భైంసా జూన్ 19 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం లో విద్యార్థులకు చదువుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని , ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కస్తూరిబా, మైనారిటీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాల, మోడల్ స్కూల్, ఇతర హాస్టళ్ల అధికారులచే సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి వసతి గృహంలో టీచింగ్ పోస్టులు, నాన్ టీచింగ్ పోస్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంత, విద్యార్థుల సంఖ్యను పెంచితే సౌకర్యాలు ఉన్నాయన్న విషయంపై ఆరా తీశారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు మేస్ ఛార్జి లు, కాస్మోటిక్ చార్జీలు, ఎంత అందుతున్నాయి, ఇంకా కావాల్సిన సౌకర్యాలు ఏమైనా ఉన్నాయా అన్న విషయంలో ఆరా తీశారు. సౌకర్యాలపై అడిగి తెలుసుకుని, మేజర్, మైనర్ రిపేర్స్ వివరాలు రాబట్టారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉన్నచోట రానున్న రోజుల్లో ఇబ్బందులు కలగ కుండా బాలికలకు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. స్థలం, గదులు ఉన్నాయా అన్న విషయన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రెసిడెన్షియల్ పాఠశాలలకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో మరింత సంఖ్యను పెంచే యో చనలో ఉన్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. ప్రవేశ పరీక్షల ద్వారా ఎంపికైన విద్యార్థులకు ప్రభుత్వం దూర ప్రాంతంలో ప్రవేశం ఇవ్వడం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సౌకర్యాలు కల్పించి, వారి వారి జిల్లాలోని అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు దూర ప్రాంతంలో వారికి అవకాశం ఇవ్వడం ద్వారా రెసిడెన్షియల్ చదువులకు దూరం కావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మా పిల్లలను బదిలీ చేయించండని ప్రతిరోజు పదుల సంఖ్యలో అర్జీలు వస్తున్నాయని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలం ఉన్న తరుణంలో చిన్నారులకు వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించడంతోపాటు, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ప్రైవేటుకు దీటుగా వసతి గృహాలు ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన సమీక్ష సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. ఒక్కో అధికారిని పిలుస్తూ ఆయన పూర్తి వివరాలు రాబట్టారు. సమీక్షలో వార్డెన్ లు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ఆర్టిఐ సెల్ చైర్మన్ గా డాక్టర్ సఫా పండరి,

## పదవి చేపట్టిన సందర్బంగా ఘనంగా శాలువాతో సన్మానించిన బాల్యమిత్రులు



డాక్టర్ సఫా పండరిని శాలువతో ఘనంగా సన్మానిస్తున్న బాల్యమిత్రులు

నిర్మల్ జిల్లా కుబీర్ జూన్ 19 అమృత్ తెలంగాణ కుబీర్ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిలింగ్ కుబీర్ మండల చైర్మన్ గా ఎంపికై పలు సామాజిక కార్యక్రమాలలో కొరుకుగా పాల్గొంటూ, పేదల కోసం, రైతుల కోసం, యువత కోసం, మహిళల కోసం అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టిన సందర్భంగా, నిన్న జరిగిన హైదరాబాదులోని రీగల్ హెూటల్ నందు''''సోషల్ జస్టిస్పర్వసభ్య సమావేశం సందర్భంగా, నేషనల్ చైర్మన్ బాల్యమిత్రుడు పాప పండరిని “"""తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ఆర్టిఐ సెల్ విభాగం చైర్మన్ గా""""""""పదోన్నతి కల్పించడం సంతోషంగా ఉందని మిత్రులు నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ శాప బండని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో

భాగంగా మిత్రులు అలికే పోతన్న, జాంగం సాయినాథ్, సంతోష్ పటేల్, మేర సతీష్, కందూర్ దిగంబర్, ఎస్.కె ఫయాజ్, మంగలి శ్రీనివాస్, తిప్ప మహేష్, చొండి మధుసూదన్, అలికే సుభాష్ పలువురు మిత్రులు డాక్టర్ సాప పండరి కి శుభాకాంక్షలు తెలుపుతూ మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని తెలియజేశారు

# మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...

## పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు..

నిర్మల్ జిల్లా భైంసా జూన్ 19 అమృత్ తెలంగాణ భైంసా పట్టణ కేంద్రంలోని గడ్డన్న కాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువ నేత పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి, నిన్నటి త్యాగాలకు వారసుడు, రేపటి తరానికి మార్గదర్శకులు, భారతదేశాన్ని ప్రగతిశీల భవిష్యత్తు వైపు నడిపించగలిగే ఏకైక వ్యక్తి నవ యువ నాయకుడు రాహుల్ గాంధీ, జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగిందిలి . ఈ కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనేకర్ కళ్యాణ్ గారు, భైంసా ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి ఫారుక్ అహ్మద్ గారు, కుబేర్ మార్కెట్ కమిటీ ఏ వైస్ చైర్మన్ హైమద్, కుబేర్ మండల మాజీ జడ్పిటిసి చౌహన్ శంకర్ గారు, ముధోల్ తాలూకా యూత్ వైస్ ప్రెసిడెంట్ ధనా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చోండి రాజేశ్వర్, మాజీ సర్పంచ్ లు విజయ్,మైపాల్ రెడ్డి, దత్తురామ్ పటిల్,మాజీ ఏఎంసీ చైర్మన్ కందూర్ సంతోష్,సీనియర్ నాయకులు హైమద్, ఖాన్, అవినాష్, ఇమ్రానొద్దీన్, బాబులల ఖాలీద్ ఖాన్, జాలిల్, నజీర్, నయీమ్ తదితరులు ఉన్నారు.



రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

# ఆదిలాబాద్ లో ఎయిర్ ఫోర్స్ తోపాటు విమానాశ్రయం(ఎయిర్పోర్ట్) త్వరగా ఏర్పాటు చేయాలి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ లో ఎయిర్ ఫోర్స్, తోపాటు విమానాశ్రయం(ఎయిర్పోర్ట్) త్వరగా ఏర్పాటు చేయాలని ఎంపీ నగేష్ . ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర ఢిల్లీ లో ఐఏఎఫ్ అధికారి మహంతి జెఎస్ కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయనతో ఆయా అంశాలపై చర్చించారు. ఆదిలాబాద్ లో సరిపడ స్థలం ఉందని చెప్పారు. ఈ మేరకు ఐఏఎఫ్ అధికారి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జాయింట్ ఐఏఎఫ్, ఏఏఐ సమావేశం పెడతామని భరోసా ఇచ్చారని ఎంపీ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లాపై దృష్టి సారించారని ఎంపీ, ఎమ్మెల్యే తెలిపారు.

# పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ : గాంధీ భవన్ లో నిర్వహించిన ఎఐసిసి అగ్రనేత, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి .. ఈ సందర్భంగా నాంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఫెరోజ్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

భీంగల్ :అమృత్ తెలంగాణ: భీంగల్ మండలం, పురనిపేట్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో గవర్నమెంట్ స్కూల్ పిల్లలకి డ్రెస్ లు ఎంపీడీవో సంతోష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ పురాణి పెట్ లో ఉన్న పిల్లలందరిని వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకి పంపించాలని వివరించారు. పిల్లల ఆరోగ్యం పై అవగాహన కల్పించి, పిల్లలు టీవీ లు,మొబైల్ చూడకుండా చదువు పై శ్రద్ధ చూపాలి అని చెప్పడం జరిగింది. గ్రామంలో మహిళా సంఘాలు రుణాలతో పాటు సంఘం సమావేశం లో ఆరోగ్యం గురించి సామాజిక అభివృద్ధి అంశాలు గురించి స్కూల్ పిల్లలను గవర్నమెంట్ స్కూల్ కి పంపాలని సంఘం సమావేశం లో మాట్లాడుకొని తీర్మానం తీసుకోవాలని చెప్పడం జరిగింది. ప్రభుత్వ పథకాలను గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు యువకులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్, సినియార్ సీసీ లు కుంట శ్రీనివాస్, పురస్తు నరేష్, స్కూల్ హెడ్ మాస్టర్, వీడీసీ అద్యక్షులు శ్రీనివాస్,గంగాధర్, కాంగ్రెటస్ పార్టీ నాయకులు దైడి.సురేష్, శీరం అను సాగర్, శివ క్రాంతి, గ్రామ కార్యదర్శి జితేందర్,ఐకేపీ వి వో ఏ కృష్ణ సాగర్. పాల్గొన్నారు.

# ఆపత్కాల స్పందనకు ముందస్తు సన్నద్ధత - ప్రజల రక్షణ కొరకు నిర్మల్ డివిజన్ బంగల్ పేట్ చెరువు వద్ద ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో 82 మందికి ప్రత్యేక శిక్షణ”





అమృత తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గతంలో ఎన్నడు లేనివిధంగా జిల్లాలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (DDRF) ని వాతావరణ సూచనల మేరకు రాబోవు వర్షాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపిఎస్ గారు ఈ స్పెషల్ పోర్సుని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో బాగంగా ఈ రోజు ఎస్పీ గారి ఆదేశాల మేరకు నిర్మల్ డివిజన్ బంగల్ పేట్ చెరువు వద్ద డిడిఆర్ఎఫ్ బృందంకి నిపుణల చేత రెస్క్యూ ఆపరేషన్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. రాబోయే వర్షాల దృష్ట్యా సంభవించే వరదలలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న భాదితులను రక్షించడానికి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిఆర్ఎఫ్ బృందంకి ఎస్పి గారి ఆదేశాల మేరకు ఈరోజు నిర్మల్ బంగల్ పేట్ చెరువు లో రెస్క్యూ ఆపరేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో డిడిఆర్ఎఫ్ బృందంలోని సభ్యులు చెరువులో మునిగిపోతున్న వ్యక్తిని రక్షించే విధానాన్ని చూపించారు. డిడిఆర్ఎఫ్ బృందానికి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఆర్ఐ రమేష్ రెస్క్యూ ప్రక్రియ మొత్తాన్ని ఎస్పీ గారికి వివరించారు. జిల్లాలోని ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా శిక్షణను పొందిన డిడిఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని మరియు టీం తో పాటు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ లలో నుండి ముగ్గురిని ట్రైనింగ్ ఇవ్వటం జరిగింది. ఇట్టి ట్రైనింగ్ పొందినవారు విపత్కర పరిస్థితుల్లో అక్కడ ప్రజల సహకారం తో DDRF బృందం వచ్చేవరకు ప్రజలని కపడం జరుగును అని జిల్లా ఎస్పీ గారు ఈ సందర్భంగా తెలియజేశారు. మొత్తం 82 మంది పోలీసు సిబ్బందిని ట్రైనింగ్ కు తీసుకోవటం జరిగింది. ముఖ్యంగా బంగల్ పేట్ చెరువు పరిసర ప్రాంతాలలో వరదలు సంభవించినప్పుడు ఈ పరిసర ప్రాంతాలలో నివసించే లోతట్టు ప్రజలను సంరక్షించడానికి ఈ బృందం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.రెస్క్యూ సమయంలో అవసరమయ్యే లైవ్ జాకెట్స్,లైఫ్ బాయ్ రింగ్స్,బోట్ పెడల్స్,రోప్స్ మరియు ఇతర సామాగ్రి మొత్తాన్ని ఈ బృందానికి సమకూర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీన ఐపిఎస్,ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, క్రిష్ణ డిడిఆర్ఎఫ్ ఇంచార్జి ఆర్ఐ రమేష్, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు,రెస్క్యూ టీమ్ మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పాలనాధికారి రాజర్షి షా గురువారం క్యాంప్ కార్యాలయం లో సంబంధిత అధికారులతో ఓపెన్ స్కూల్, ఉల్లాస్, అంగన్వాడి చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేసిన వివరాలు, బడి బయట పిల్లలు, బడిమానివేసిన పిల్లలను గుర్తించిన వివరాలు పై సమీక్షా సమావేశం నిర్వహించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . ఈ నెల 30 వరకు నమోదు ప్రక్రియ, ఉల్లాస్ యాప్ లో అప్ లోడ్, తదితర పూర్తి చేయాలనీ ఆన్నారు.పాఠశాల దశలోనే బడి మానేసిన పిల్లలు విద్య యొక్క ప్రధాన స్రవంతిలోకి తిరిగి చేరడానికి, సమర్థులైన విజయవంతమైన పౌరులుగా మారడానికి అవకాశాలను కల్పించడం, నేర్చుకున్న విద్యను సమాజాన్ని మూల్యాంకనం చేయడానికి ఓపెన్ లెర్నింగ్ సిస్టమ్ ద్వారా మంచి సంబంధిత విద్యను అందించడం జరుగుతుందని అన్నారు.

ఓపెన్ స్కూల్ దూరవిద్య

విద్యావిధానంలో పదోతరగతి, ఇంటర్ ప్రవేశాలు ఈ నెల 12 నుంచి ప్రారంభించడం జరిగినదని, పదవ తరగతి ప్రవేశ ఫీజు ఓసీ పురుషు లకు రూ.1400, ఇతరులకు రూ.1000, ఇంటర్ ప్రవేశానికి ఓసీ పురుషులకు రూ.1500, ఇతరులకు, మహిళలకు 1200. www.telanganaopenschool.org వెబ్ సైట్ ద్వారా చెల్లించాలని వివరించారు. వెబ్ సైటు ద్వారా ఆన్లైన్ దరఖాస్తు పూరించి, ఫీజు చెల్లించి అధ్యయన కేంద్రాల్లో అందజేయాలని సూచించారు. సందేహాలకు ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ అశోక్ 80084 03519 నెంబరును సంప్రదించాలని సూచించారు.

ఓపెన్ స్కూల్ పదవ తరగతి ఇంటర్మీడియట్ కోర్సులలో-2025-26

అడ్మిషన్ల గడువు :ఏలాంటి అపరాధ రుసుము లేకుండ తేది 12-06-2025 నుండి 11-07-2025

నిర్ణీత అపరాధ రుసుముతో తేది: 12-07-2025 నుండి 12-08-2025

ఇంటర్ రిజిస్ట్రేషన్ ఫీజు : రూ.300/- (అందరికి) ఆఫ్ లైన్ చార్జీలు అదనం అపరాద రుసుము పదవ తరగతికి రూ? 100/- మరియు ఇంటర్మీడియట్కు రూ? 200/- ఎస్.ఎస్.సి. మరియు ఇంటర్మీడియట్లో ప్రవేశం పొందగోరు అభ్యాసకులు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం, వెబ్ సైట్ www.Telanganaopenschool.org ద్వారా ఆన్లైన్ ఫారంను (నమోదు) పూర్తిచేసి డెబిట్/క్రెడిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్ ద్వారా అడ్మిషన్ ఫీజు చెల్లించి రశీదు పొంది, సంబందిత అధ్యయన కేంద్రాలలో అడ్మిషన్ ఫారం ప్రింటౌట్ తోపాటు ధృవపత్రాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని ఆన్నారు. అడ్మిషన్ ఫీజు ఆన్ లైన్ ద్వారా చెల్లించిన సంక్షిప్త సమాచారం (మెసెజ్ - ఓ.టి.పి) వారి సెల్ ఫోన్లకు అందుతుందని ఈ విషయాల పై విస్తృత ప్రచారము గావించి అభ్యాసకులు అధిక సంఖ్యలో అడ్మిషన్ పొందుటకు గాను తగు చర్యలు చేపట్టి లక్ష్యాలను సాధించాలని ఆన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఆయా అంశాల పై ఉల్లాస్ లో భాగంగా 21 మండలాల్లో గుర్తించబడిన అభ్యాసకులు, వాలంటీర్లు, 14 సంవత్సరాల కంటే తక్కువ , 14 ం వయసు గల పిల్లలు, 15 సంవత్సరాల అర్హత గల పిల్లలను ఎంతమందిని గుర్తించారని, ఇంకా ఎంతమందిని గుర్తించాలని, అడిగి తెలుసుకొని సర్వేను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. అవసరమైతే వాలంటీర్లు గా పంచాయితి సెక్రటరీల ను నియమించాలని ఆన్నారు. జూన్ చివరి నాటికి పూర్తి చేయాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ అశోక్, deo శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సీవిన్ రాజు, dwo మిల్కా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనదిచేయనైనద

# చేయూత పింఛన్లు పేదల జీవన ప్రమాణాల బాగుదలకు తోడ్పడతాయి: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి పేదల అభ్యున్నతికి చేయూత పింఛన్లు ఎంతో ఉపయోగపడతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేయూత పింఛన్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు సమయానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పింఛన్లు పొందుతున్న వారిలో ఎవరైనా మరణించినట్లయితే, వారి కుటుంబ సభ్యులకు వెంటనే పింఛన్లను మళ్లించాల్సిందిగా సూచించారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, నిధులు విడుదలైన వెంటనే పింఛన్ల చెల్లింపులు జరగాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు తగిన బాధ్యతతో వ్యవహరించాలని, పింఛన్లు ఇచ్చే ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, అర్హులైన పింఛన్దారుల వివరాలను పకడ్బందీగా పోర్టల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (సోషల్ సెక్యూరిటీస్-పెన్షన్స్) గోపాలరావు, ఐకెపి ఎడిసి చరణ్ దాస్, డిపిఓ శ్రీనివాస్, డిపిఎం శోభ, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవ సుషన్ గరీబ్ కళ్యాణ్ ప్రోగ్రాంలో పాల్గొన్న అజయ్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ నియోజవర్గం న్యూస్ : తెలంగాణ బీజేపీ యస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆదేశానుసారం సేవ సుశాన్ గరీబ్ ప్రోగ్రామ్ ఖానాపూర్ అసెంబ్లీ (నియోజకవర్గం )లో పాల్గొన్న బీజేపీయస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట అజయ్ కుమార్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ అసెంబ్లీ లో ఖానాపూర్ మండల్ గోసంపల్లి గ్రామంలో బీజేపీ యస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ అదరివాడు అని దళితులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో అనేక పథకాలు ఉన్నాయని దళితుని రాష్ట్రపతి చేసిన ఘనత ఈ మోడీ ప్రభుత్వంది అని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ యస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం రవీందర్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ టేకు ప్రకాశ్, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు పాలేపు శేఖర్,రామగిరి.రాజు,బూత్ అధ్యక్షులు మోతే. రవీందర్, నెరేళ్ల.రాజేందర్, కాలేరి రాజేందర్, మండల్ కార్యదర్శి బట్టు వరుణ్, కొండేరీ సాయిరాం,సింగం వెంకటేష్,వొడ్డినల.రాజేశ్వర్, బలాస్టు. చిన్నారెడ్డి,బత్తుల నారాయణ,నాగరాజు,గడ్డం సాయి కుమార్,తూర్పాటి.గణేష్, గడ్డం. పెద్దసాయి, గడ్డం ప్రభాస్,పత్రి రాజేష్,శాతం పోతారాజ్,ఆమంద. రాజేశ్వర్,ఆడిదెల మహేష్,ఆమంద కుమార్,లవంగాల.రాజు,ప్రశాంత్, నరేష్,భూమన్న, రమేష్, నర్సయ్య,బీజేపీ నాయకులు పాల్గొన్నారు

# అనుకుంటాలో కుమారుని జన్మదిన సందర్భంగా ప్లేట్ల పంపిణీ



కుమారుడి జన్మదిన సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో ప్లేట్ల పంపిణీ చేస్తున్న రావుల శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అనుకుంట wd 4 రావుల శంకర్ స్నేహ దంపతుల కుమారుని పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ప్లేట్స్ ఇవ్వడం జరిగింది శంకర్ ను పలువురు అభినందించారు

# బెల్లంపల్లి పట్టణంలో వికసిత్ భారత్ సంకల్ప సభ కు ముఖ్యఅథితి గా హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి చిట్యాల సుహాసిని రెడ్డి



అమృత్ తెలంగాణ మంచిర్యాల న్యూస్ : బెల్లంపల్లి పట్టణంలో వికసిత్ భారత్ సంకల్ప సభ కు ముఖ్యఅథితి గా హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి చిట్యాల సుహాసిని రెడ్డి . ఈ సమావేశంలో 11 సంవత్సరాల మోడీ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ మాజీ శాసనసభ్యులు శ్రీమతి శ్రీదేవి,హేమాజీ,తిరుపతి,సంతోష్,కల్యాణి పాల్గొన్నారు.

# జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపీ




జక్రాన్ పల్లి :అమృత్ తెలంగాణ: నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి జక్రన్ పల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారని ఎస్సై మాలిక్ రెహ్మాన్ తెలిపారు. సందర్భంగా ఏసీపీ పలు అంశాలపై సమీక్ష నిర్వహించి, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. స్టేషన్ పనితీరు సమీక్ష, రిసెప్షన్, కంప్యూటర్ సిబ్బంది పనితీరు పరిశీలన 5 విధానం అమలుపై సమీక్షపోలీస్ వాహనాల పార్కింగ్ పరిస్థితుల పరిశీల, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారని తెలిపారు. గంజాయి నిర్మూలన కోసం పటిష్ట చర్యల చేపట్టాలని అన్నారు. సైబర్ మోసాలు, గేమింగ్ యాప్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్టేషన్ సిబ్బంది సమస్యల పరిష్కారం గురించి సూచనలు చేశారు.

# రైతులకు బాసటగా రైతు భరోసా.

## బుధవారం నాటికీ 156.95 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.


జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం క్రమంగా రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం రూ.156.95 కోట్ల రైతు భరోసా నిధులు విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,54,195 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా నిధులు చేరాయని వివరించారు. మిగిలిన రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ఈ పథక ప్రయోజనమని పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గడం వల్ల సాగు పనులను ముందుగానే ప్రారంభించేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్పష్టంచేశారు. పంట ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

## జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యోగా సాధనలో భాగంగా అవసరమయ్యే యోగ మ్యాట్లు అందించామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సువర్ణ దుర్గ కంపెనీ సహకారంతో అందించిన వెయ్యి యోగ మ్యాట్లను జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, విద్యార్థుల్లో యోగాపై అవగాహన పెంచాలన్నారు. కేజీబీవీలు, పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు యోగా సాధనలో భాగస్వాములవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయిలోనే యోగాను విద్యార్థుల జీవనశైలిలో భాగం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ పి. రామారావు, ఎస్సీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, మోహన్ సింగ్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, సలోమి కరుణ, రాజేశ్వర్, లింబాద్రి, ప్రవీణ్, నరసయ్య, కేజీబివి ప్రత్యేక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి




కంఠేశ్వర్ : అమృత్ తెలంగాణ: క్షయ వ్యాధిని అంతమొందించడానికి క్షయ రహిత సమాజమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించింది 2030 నాటికి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా ఈ వ్యాధి నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టినది. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంతో వందరోజుల టీబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు వైద్య సిబ్బంది రంగంలోకి దిగారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కలిగించడం టిబి రోగులకు పోషకాహారాన్ని ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని టీబీ వ్యాధి ఎప్పుడైనా ఎవరికైనా వచ్చే అవకాశాలు ఉన్నాయని అది ధనిక పేద అనే భేద భావాలు చూడకుండా ప్రతి ఒక్కరికి వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి శానిటేషన్ వర్కర్స్ అందరూ జాగ్రత్తలు పాటిస్తూ తమ విధులు నిర్వహించాలని, గుంపులుగా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని, సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. టీబీ లక్షణాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని రెండు వారాలకు మించి ఎవరికైతే దగ్గు ఉన్న ఆకలి లేకపోయినా బరువు తగ్గిన చెమటలు పట్టడం, రక్తపు చారలు కనబడిన వారందరూ కూడా టీబి కి సంబంధించిన పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలి. నిజాంబాద్ జిల్లాలో ఈరోజు నుండి సరిగ్గా ఐదు రోజుల వరకు మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి ఒక్క సానిటరీ వర్కర్స్ అందరికీ టిబి, హెచ్ఐవి, హైపెటైటిస్ బి /సి ,సిఫిలిస్, బిపి డయాబెటిక్ వంటి అంటే వాటికి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు, అలాగే డిటిసి ఓ మరియు డి ఎం అండ్ హెచ్ ఓ చేతులమీదుగా టీబి రోగులకు ఫుడ్ బాస్కెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా టీబి నియంత్రణ అధికారిని డాక్టర్ దేవి నాగేశ్వరి, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ ఆఫీసర్ డాక్టర్ అశోక్, మున్సిపల్ ఆఫీసర్ వాహిద్ ఆలి, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, హెల్త్ ఎడ్యుకేటర్ ఘన్పూర్ వెంకటేష్,జిల్లా పిఎండిటి కోఆర్డినేటర్ రవి, డి.పీ.సీ. లక్ష్మణ్, పి.పి.ఎం. కోఆర్డినేటర్ నరేష్ శ్యామల, విజయ మాల ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా పదవీ విరమణ మహోత్సవం

ఆర్మూర్ : మండలంలోని గోవింద్ పేట్ ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ మందాపురం లింబాగౌడ్ పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు జింధం నరహరి రూపొందించిన అక్షరాభిషేకం–జీవన తరంగాలు అనే కరపత్రాన్ని ఆవిష్కరింపజేసి,వారు మాట్లాడుతూ 38 వసంతాల ఉపాధ్యాయ వృత్తి ప్రస్థానంలో ఎందరెందరో విద్యార్థులను జాతి గర్వించే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దిన లింబాగౌడ్ విధి నిర్వహణను మించిన దేశసేవ లేదని తపించి సమయపాలన, అంకితభావంతో విధులు నిర్వహించి ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలిచారన్నారు.పీఆర్టీయు సంఘంలో అనేక పదవులు అనుభవించి,అధ్యక్షులుగా ఎనలేనిసేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఇందిర, మాజీ సర్పంచ్ బండమీది జమున గంగాధర్ ,మాజీ ఎంపీటీసీ యల్ల రాజ్ కుమార్, పి ఏసిఎస్ చైర్మన్ బంటు మహిపాల్, పి ఆర్ టి యు రాష్ట్ర అస్సియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ పటేల్ ,రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి ,సంతోష్,పిఆర్ టి య మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇట్టెం గోపాల్ ,అశోక్ పాఠశాల ఉపాధ్యాయులు మయి జ్ఞానపుష్ప, రాజేష్ కుమార్, రాజ్ కుమార్, సుజాత, సునిత, స్వరూపారాణి, మహేశ్వర్,శ్రీనివాస్,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అనసూయ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెపిసి సంస్థకు వార్నింగ్ ఇచ్చిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే..


నాగిరెడ్డిపేట్: అమృత్ తెలంగాణ: బుధవారం రోజు కే పి సి సంస్థ నిర్లక్ష్యంతో ఎల్లారెడ్డి మండలం మల్లయ్య పల్లి వద్ద నాగిరెడ్డిపేట్ మండలం మాల్ తుమ్మెద వద్ద ప్రమాదాలు జరగడంతో అందులో మల్లేపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందడం పై కెపిసి సంస్థ పై ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి తెలిపారు. మల్లేపల్లి ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అదేవిధంగా మాల్ తుమ్మెద మద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దిగంబర్ శర్మకు అన్ని రకాలుగా చికిత్సలు దగ్గరుండి చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపినట్లు రామచంద్రారెడ్డి తెలిపారు. పనుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి సక్రమంగా పని నిర్వహించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

## గ్యాంగ్ లీడర్ బ్యూటీ అందాల డోస్ పెంచుతోంది



నాని గ్యాంగ్ లీడర్ సినిమా తో పాటు శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించిన ముద్దుగుమ్మ ప్రియాంక అరుల్ మోహన్. రెండు సినిమాల్లో కూడా చాలా పద్ధతైన పక్కింటి అమ్మాయి పాత్రలో కనిపించి మెప్పించిన ఈ అమ్మడు తమిళంలో వరుసగా ఆఫర్లు దక్కించుకుంటుంది. శివ కార్తికేయన్ తో డాక్టర్ మరియు డాన్ సినిమాల్లో నటించి సక్సెస్ లు దక్కించుకుంది. సినిమాల ఎంపిక విషయంలో ఈ అమ్మడు ఆచితూచి వ్యవహరిస్తుంది. హీరోయిన్ గా ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు తక్కువే అయినా కూడా వచ్చిన గుర్తింపు మాత్రం ఎక్కువే. ఈమె స్కిన్ షో విషయంలో కూడా పెద్దగా ఆసక్తి చూపించిన దాఖలాలు ఇప్పటి వరకు లేదు. కాని తాజా పరిణామాలు చూస్తుంటే ఈ గ్యాంగ్ లీడర్ బ్యూటీ అందాల డోస్ పెంచుతున్నట్లు గా అనిపిస్తుంది. ఆమధ్య నడుము అందాన్ని ఎక్స్ పోజ్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. హీరోయిన్ గా ఈ అమ్మడు గ్లామర్ పాత్రలు చేసేందుకు సిద్ధం అన్నట్టుగా ఆ ఫోటోలతో చెప్పకనే చెప్పింది. హీరోయిన్ గా ఇక ముందు చేయబోతున్న సినిమాల్లో ఒక మోస్తరు వరుకు అందాల ఆరబోత కు ఎలాంటి ఇబ్బంది లేదు అన్నట్లుగా మరోసారి ఈ అమ్మడు తాజా ఫోటో షూట్ తో తేల్చి చెప్పింది. ప్రియాంక తాజాగా షేర్ చేసిన ఫోటోల్లో షర్ట్ బటన్స్ పూర్తిగా తీసేసి నడుము అందాన్ని చూపిస్తూ మతులు పోగొడుతోంది. సాదారణంగా ముద్దుగుమ్మలు స్కిన్ షో చేయకుండా అప్పుడప్పుడు ఇలా నడుము కనిపించి కనిపించకుండా ఎక్స్ పోజ్ చేసినా కూడా హాట్ టాపిక్ అవుతుంది. ఇప్పుడ ప్రియాంక మోహన్ విషయంలో అదే జరుగుతుంది. ఈమె చిన్న ఎక్స్ పోజింగ్ కే అందాల డోస్ పెంచుతున్న ప్రియాంక అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. కొందరు మాత్రం ప్రియాంక హాట్ గా కంటే కూడా క్యూట్ గానే ఎక్కువ అందంగా ఉంటుంది. అందుకే ముందు ముందు ఈ అమ్మడు హాట్ అందాలను షేర్ చేయవద్దంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. మరి ఈ అమ్మడి ముందు ముందు అడుగులు ఎలా ఉంటాయో చూడాలి.

## కృతికి ఆరంభమే పాన్ ఇండియా ఆఫర్



కెరీర్ ప్రారంభించిన తక్కువ సమయంలోనే అసాధారణ స్టార్ డమ్ ని అందుకున్న తారలు కొందరున్నారు. ఇటీవలి కాలంలో కన్నడ బ్యూటీ రష్మిక మందన ఈ కేటగిరీకి చెందుతుంది. ఆ తర్వాత మరో పేరు తెలుగు సినీసర్కిల్స్ లో ప్రముఖంగా వినిపిస్తోంది. ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి మోస్ట్ లక్కీయెస్ట్ గాళ్! అంటూ ప్రశంసలు అందుకుంటోంది. ఈ బ్యూటీ ఉప్పెన తర్వాత వరుసగా పలు క్రేజీ చిత్రాలకు సంతకాలు చేసింది. ఇందులో వారియర్ లాంటి పాన్ ఇండియా సినిమా తనకే దక్కడం లక్కీ అని చెప్పాలి. ఇటీవల విడుదలైన ట్రైలర్ లో కృతి లుక్ ఎంతో క్యూట్ గా ఆకట్టుకుంది. నిజానికి కొందరికి టైమ్ అలా కలిసొచ్చేస్తుంది. కెరీర్ ఆరంభమే లింగుస్వామి లాంటి ప్రతిభావంతుడి నిర్దేశనంలో కృతి పాన్ ఇండియా నాయికగా పరిచయమైపోతోంది. ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని సరసన కృతి శెట్టి కనిపించనుంది. లింగుసామి దర్శకత్వం వహించిన ఈ చిత్రం గురువారం విడుదల కానుంది. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. యుఏ సర్టిఫికేట్ ను పొందినట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా 155 నిమిషాల నిడివితో ఉంటుందని.. ఇది మంచి రన్ టైమ్ అని కూడా చిత్రబృందం ధృవీకరించారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ నిర్మించిన ఈ ద్విభాషా చిత్రంలో ఆది పినిశెట్టి– అక్షర గౌడ– నదియా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సౌండ్ ట్రాక్ లు అందించారు.

## ఆ మూడు రోజులు మధురమైనవి అంటున్న మిల్కీ బ్యూటీ!



పాల నురగ చాయతో మెరిసిపోయే మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా రంగంలోకి ప్రవేశించి దాదాపు 15 ఏళ్లు దాటిపోయింది. మంచు మోహన్ బాబు కుమారుడు మంచు మనోజ్ హీరోగా శ్రీ చిత్రంలో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అందాల భామ ఆ తర్వాత టాలీవుడ్ లో స్టార్ హీరోలందరితో నటించింది. ఇక మెగా హీరోలందరితో నటించిన రికార్డు తమన్నా పేరు మీదే ఉంది. మెగాస్టార్ చిరంజీవి (సైరా) పవన్ కల్యాణ్ (కెమెరామెన్ గంగతో రాంబాబు) వరుణ్ తేజ్ (ఎఫ్ 3) రామ్ చరణ్ (రచ్చ) అల్లు అర్జున్ (బద్రీనాథ్) ఇలా మెగా హీరోలతో ఆడిపాడింది.. ఈ భామ. వీరు మాత్రమే కాకుండా టాలీవుడ్ స్టార్ హీరోలందరితోనూ తమన్నా నటించింది. కాగా తమన్నా ఓవైపు సినిమాలు వెబ్ సిరీసుల్లో మరోవైపు ఐటెమ్ సాంగులకు కూడా ఓకే అంటోంది. దాదాపు ఆమె కెరీర్ ఎండింగ్ కు చేరుకుంది. ఈ నేపథ్యంలో దీపముండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే రీతిలో వచ్చిన ప్రతి ఆఫర్ కు సై అంటోంది. అలాగే మరోవైపు ఈ భామకు ఆధ్యాత్మిక చింతన కూడా ఎక్కువే. ఇటీవల కాలంలో గుళ్లూ గోపురాలు శక్తి పీఠాలు అంటూ సందర్శనలు చేస్తోంది. తన తోటి హీరోయిన్లు.. సమంత నయనతారలు ఈ దేవాలయాల సందర్శనలో మిల్కీ బ్యూటీకి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంతవరకు పెళ్లి ఊసెత్తని తమన్నాషూటింగ్ విరామ సమయంలో ఆలయాలకు వెళ్లి దైవదర్శనం చేసుకుంటోంది. అంతేకాదు ఇటీవల హిమాలయ ప్రాంతాలను కూడా చుట్టివచ్చింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## సౌందర్యలో ఎన్నటికీ తరగని నిధులు అవే



రాంచీ డైరీస్– రక్తాంచల్ వెబ్ సిరీస్ లతో పాపులరైన బ్యూటీ సౌందర్య శర్మ. దిల్లీ టు గల్లీ ఈ భామకు భారీ ఫాలోయింగ్ పెరిగింది అంటే ఆ రెండు సిరీస్ లు కారణం. నటిగా మరో లెవల్ చూపించిన ఈ బ్యూటీ నిజానికి యాక్టర్ కాబోయి డాక్టర్ అయిన తన మామ్ ఇచ్చిన స్ఫూర్తితో సినీరంగంలో అడుగుపెట్టింది. ఇక ఇటీవలి కాలంలో బాలీవుడ్ లో బిగ్ రేంజ్ చూపించేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. పంతం పట్టుదలతో ఎంత దూరం అయినా వెళ్లేందుకు సౌందర్య శర్మ వెనకాడదు. పోటీ ప్రపంచంలో తనని తాను ఆవిష్కరించుకునేందుకు వైవిధ్యమైన ప్లాన్ తో దూసుకెళుతోంది. అనుపమ్ ఖేర్ నిర్మించిన రాంచీ డైరీస్ తో తెరకు పరిచయమైన సౌందర్య శర్మ నటిగా తన పాత్రను పోషించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత రక్తాంచల్ రెండు భాగాల్లో నటించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com